# పుడమి తల్లికి పూల శోభ

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురం

రామగిరి, అక్టోబర్ 22 : పుడమి తల్లి పూల శోభతో పులకరించింది. 9 రోజుల బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు పెద్ద బతుకమ్మను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబురాలు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వైభవోపేతంగా జరిగాయి. వాడవాడనా ఆడబిడ్డల బతుకమ్మ పాటలతో హోరెత్తాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు రాత్రి పొద్దుపోయే దాకా ఆడిపాడగా పల్లె, పట్నం హరివిల్లులా మారింది. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా. మమ్ములందరినీ చల్లంగా చూడు.. వచ్చే ఏడాది మళ్లీ రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. దీంతో 9 రోజుల బతుకమ్మ సంబురాలు ముగిశాయి.


హాలియా : వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కేతేపల్లి : కొత్తపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు




నల్లగొండ పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు




తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు




చర్లపల్లిలోని నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం వద్ద..


మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ఉమామహేశ్వర దేవస్థానం బోటింగ్ ఏరియాలో బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డలు


నేరేడుచర్లలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు


నల్లగొండ పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సూర్యాపేట పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో మహిళలతో సెల్ఫీ తీసుకుంటున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


నల్లగొండ పట్టణంలోని రాక్‌హిల్స్ కాలనీలో..


దామరచర్ల : బతుకమ్మ పేరుస్తున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో..




సూర్యాపేట పట్టణంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు